# SWETCHA GORA EYE BANK

Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**drgsamaram@gmail.com **Ph:** 9704020303, 8374844977

**Website:**www.swetchagoraeyebank.org

| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G Samaram** |

ప్రచురార్థం

## నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు ప్రారంభం

– విజయవాడ 25.8.2023

"నేత్రదానం మహోన్నతం. మరణించిన వారి నేత్రాలతో అంధుల జీవితాల్లో వెలుగు వస్తుంది. ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానానికి తమ సంకల్పాన్ని తెలియచేయాలి" అని ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోలు సొసైటీ డిస్ట్రిక్స్ ప్రోగ్రామ్ మేనేజర్ డా॥పి.శిరీష నాస్తికకేంద్రంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలోని నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని ప్రారంభిస్తూ పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోలు సొసైటీ ద్వారా అంధత్వ నివారణకి రకరకాల కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నేత్రదానం విషయంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ చేస్తున్న కృషి అమోఘమైందన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥సమరం మాట్లాడుతూ గత 28సంవత్సరాలుగా నల్లగుడ్డు అంధత్వ విషయంలో ఈ ఐ బ్యాంక్ గణనీయమైన కృషి చేస్తోందని, ఇంతవరకు 892మందికి రెండు కళ్ళ అంధత్వం ఉన్నవాళ్ళకి చూపుని ప్రసాదించి వాళ్ళ జీవితాలని ఎంతో సుఖంగా మలిచామన్నారు. నేత్రదానం గురించి సమాజంలో అర్థంలేని భయాలు, అపోహలు ఉన్నాయని, అవి తొలగాలన్నారు. అమూల్యమైన నేత్రాలని మట్టిపాలు, బుగ్గిపాలు చేయవద్దన్నారు. నేత్రదానం అనేది మనిషిలో మానవత్వానికి చిహ్నం అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి చివరి కోరిక నేత్రదానం కావాలన్నారు. ఈ ప్రచార పక్షోత్సవాల ప్రారంభ సభకి అధ్యక్షత వహిస్తున్న డా॥బి.కీర్తి మాట్లాడుతూ నల్లగుడ్డు అంధత్వ నివారణ విషయంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ సందర్భంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్‌కి తమ అమూల్యమైన సేవలందిస్తున్న డా॥పి.ప్రభాకరశాస్త్రి, డా॥కె.విజయశేఖర్‌లను చివరిగా ఉచితరీతిన సత్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ కార్యదర్శి శ్రీ ఆర్.రాము మాట్లాడుతూ స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్‌తో కలిసి రోటరీ క్లబ్ నేత్రదానం విషయంలో కృషి చేస్తుందన్నారు. తొలుత స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ మేనేజర్ శ్రీ డి.రవికుమార్ అతిథులని వేదికపైకి ఆహ్వానించగా, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి వందన సమర్పణ చేసారు. ఈ సభలో డా॥మారు, శ్రీ నియంత, శ్రీ హరిసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఎంతోమంది యువతీ యువకులు ఈ సభలో ఉత్సాహంగా పాల్గొనడమే కాక వారిలో అనేకమంది నేత్రదానానికి సంసిద్ధతను తెలియచేస్తూ నేత్రదాన ప్రతిజ్ఞా పత్రాలను నింపి ఇచ్చారు.